

క్లుప్తంగా

శ్రీవారి సేవలో ప్రముఖులు


సినీ నటుడు సందీప్ మాధవ్

తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు సేవించుకున్నారు. వీరిలో తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ, బీజేపీ నేత సీఎం రమేష్, సినీ నటుడు సందీప్ మాధవ్ ఉన్నారు. ప్రముఖులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు ఇచ్చారు. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.


తెలంగాణ మంత్రి దామోదర్ రాజనర్సింహ

అమర వీరులకు జోహార్


కులశేఖర్ ఆళ్వార్ మార్గంలోని భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ విగ్రహాల వద్ద నాయకుల నినాదాలు, నివాళులర్పిస్తున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

- భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు ఘన నివాళి
- మహనీయుల విగ్రహాలను నెలకొల్పిన ఘనత మాదే...
- తిరుపతి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి




తిరుపతి మంగళం: దేశ ప్రజల బానిసత్వాన్ని పోగొట్టి దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఉరికంబాన్ని ఉయ్యాలగా స్వీకరించిన అమర వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లని తిరుపతి వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా శనివారం తిరుపతి ఆళ్వార్ మార్గంలో ఏర్పాటు చేసిన వారి విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తు చేశారు. అలాంటి అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దశాబ్దాలుగా స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను తిరుపతిలో ఏర్పాటు చేయాలని మొరపెట్టుకున్నా ఏ ఒక్కరూ పట్టించుకోలేదన్నారు. అయితే తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కులశేఖర్ ఆళ్వార్ మాస్టర్‌ప్లాన్ మార్గంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ విగ్రహాలను నెలకొల్పామన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడవాలని యువతకు సూచించారు. టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, చిమట రమేష్, దొడ్డారెడ్డి మురళీరెడ్డి, చింతలచేను గోపి, మద్దాలి శేఖర్, ఉదయగిరి రమేష్, వెంకటేష్‌రాయల్, రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.

సమ్మర్ కోచింగ్ క్యాంపులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: విజయవాడ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సంస్థ (శాప్) ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంపుల నిర్వహణకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతి ఏటా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో మే 1 నుంచి 31వ తేదీ వరకు నెల రోజుల పాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమ్మర్ క్యాంపులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు 50 క్యాంపులతోపాటు ప్రతి క్యాంపులో 25 మంది బాలురు, 25 మంది బాలికలను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపుల నిర్వహణకు ఔత్సాహికులైన పీఈటీలు, పీడీలు, సీనియర్ క్రీడాకారులు, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఈ నెల 31వ తేదీలోపు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, తిరుపతి వారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 95420 34270, 98663 17312 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.







శ్రీరామలో సాంకేతిక సదస్సు


కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న అతిథులు, కళాశాల యాజమాన్యం

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఆవిష్కార్-2024 అనే అంశంపై జాతీయ స్థాయి సాంకేతిక సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధినేత మన్నెం రామిరెడ్డి గౌరవాధ్యక్షుడిగా హాజరై అతిథులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు, ఉపాధి అవకాశాలను విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం తిరుపతి ఐఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పీఎస్ సాయి కృష్ణ విద్యార్థులకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాల ఆవశ్యకత అనే అంశంపై అవగాహన కల్పించారు. పలు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులకు ఆవిష్కార్-24 క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం అరవింద్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ కె.జయచంద్ర, త్రివిక్రమ్, బి.లలిత పాల్గొన్నారు.









క్లుప్తంగా

రాష్ట్ర రెజ్లింగ్ పోటీల విజేతలకు అభినందనలు



పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభతో 15 పతకాలు సాధించిన క్రీడాకారులను ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలిపింక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ నెల 20, 21వ తేదీల్లో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో 15 పతకాలు సాధించడం తిరుపతి జిల్లాకు గర్వకారణమన్నారు. నిరంతరం శ్రమించే శిక్షకుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులందరూ ప్రతి రోజు చక్కటి తర్ఫీదు పొందడంతోనే అత్యుత్తమ ప్రతిభతో పతకాలను జిల్లా క్రీడాకారులు కైవసం చేసుకున్నారని తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని అన్ని క్రీడల్లో రాణించాలని అప్పుడే రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడలలో పతకాలు సాధించగలరని తెలిపారు. జిల్లా ఒలిపింక్ అసోయేషన్ కార్యదర్శి శ్రీధర్, రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సురేష్, సహ కార్యదర్శి రవి, రవిరెడ్డి పాల్గొన్నారు.

పది మూల్యాంకన సమస్యలు పరిష్కరించాలి



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనం(స్పాట్ వాల్యుయేషన్)లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ నాయకులు తెలిపారు. ఆ మేరకు తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) డాక్టర్ వి.శేఖర్‌ను శనివారం ఎస్టీయూ జిల్లా ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు ఎ.జగన్నాథం, కఠారి మోహన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న ఉపాధ్యాయులు, చంటి బిడ్డల తల్లులు, ఓపెన్ హార్ట్ సర్జరీ, గుండె, న్యూరో సమస్యలతో బాధపడుతున్న వారు, పదవీ విరమణకు దగ్గర్లో ఉన్న వారికి, స్పాట్ సెంటర్‌కు దూరంగా నివాసం ఉన్న ఉపాధ్యాయినులు, పదోన్నతి పొంది మూడేళ్ల పూర్తికాని స్కూల్ అసిస్టెంట్లకు స్పాట్ వాల్యూయేషన్ విధుల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. అలాగే మూల్యాంకనం కేంద్రాల్లో కనీస వసతులైన బల్లలు, కుర్చీలు, ఎండ తీవ్రత దృష్ట్యా కూలర్స్, ఫ్యాన్లు, చల్లని నీరు, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా వాష్ రూమ్‌లు తదితర సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పదో తరగతి మూల్యాంకన విధుల్లో పనిచేసిన కొందరు ఉపాధ్యాయులకు ఇంతవరకు రెమ్యునరేషన్ ఇవ్వలేదని, వెంటనే అది చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, కె.ధనుంజయనాయుడు, రామాంజనేయులు, జిల్లా నాయకుడు దేవేంద్ర పెరిమిడి, డివిజన్ నాయకులు వాసు, ఎం.వెంకటరమణ, మహిళా కన్వీనర్లు రేణుకాదేవి, జె.దాక్షాయణి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో డీఐజీ

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ఓ సతీష్ కుమార్, సీఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ జగన్నాథరెడ్డి, వీఐ ప్రతాప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు భరోసా

- వైఎస్సార్ సీపీలో చేరిన మాజీ కౌన్సిలర్ అమ్ములమ్మ, కాటయ్య
- పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే భూమన



టీడీపీ మాజీ కౌన్సిలర్ అమ్ములమ్మను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూమన



అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు జోరేపల్లి కాటయ్యను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూమన

తిరుపతి మంగళం: రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు పేదల జీవితాలకు భరోసాగా మారాయని వైఎస్ఆర్ సీపీలో చేరిన మాజీ కౌన్సిలర్ అమ్ములమ్మ, అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు జోరేపల్లి కాటయ్య తెలిపారు. రాష్ట్రంలో పేదలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలకు, తిరుపతిలో భూమన అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్ఆర్ సీపీలో చేరామని వారు తెలిపారు. తిరుపతి 13, 14 డివిజన్ల పరిధిలో టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేస్తూ, సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని... తిరుపతి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డికి ఓట్లు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన లభించింది. మహిళలు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆయనకు అడుగడుగునా దిష్టి తీస్తూ, పూలు జల్లుతూ స్వాగతించారు.

వైఎస్సార్ సీపీలో చేరిక

తిరుపతి 13, 14 డివిజన్లలోని టీడీపీ మాజీ కౌన్సిలర్ అమ్ములమ్మ, అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు జోరేపల్లి కాటయ్యతోపాటు మరి కొంతమంది శనివారం డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు, స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్కే బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వారు చెప్పారు. గతంలో తాము టీడీపీలో పనిచేశామని, అయితే అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధి మరో 30 ఏళ్లు గడిచినా టీడీపీకి సాధ్యం కాదని తెలిపారు. ప్రజా సంక్షేమం, తిరుపతి అభివృద్ధిని పట్టించుకోని టీడీపీలో ఉంటే విలువ ఉండదన్న ఆలోచనతో వైఎస్సార్ సీపీలో చేరామని వారు తెలిపారు. పార్టీలు ముఖ్యం కాదని, అభివృద్ధి చేసే వారి పక్షాన నిలబడుతామన్నారు. ఈ ఎన్నికల తర్వాత టీడీపీ, జనసేన పార్టీలు భూస్థాపితం అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, పార్టీ నగర అధ్యక్షుడు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లాని బాబు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కడపగుంట అమరనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు కోటూరు శశి, రాపూరి ప్రసాద్, తాళ్లూరి ప్రసాద్, అనీల్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే మహిళలు మహరాణులు



తిరుపతి ఎంఆర్‌పల్లి మహిళల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

- అభివృద్ధి చేశా... ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించండి
- ఎంఆర్‌పల్లి మహిళల ఆత్మీయ సమావేశంలో భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: మహిళలు బాగుంటేనే వారి ఇంటితోపాటు రాష్ట్రం బాగుంటుదన్న ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలను అందించి వారిని మహరాణులుగా చేసిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి సగర్వంగా చెప్పారు. తిరుపతి ఎంఆర్‌పల్లిలో శనివారం స్థానిక మహిళలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు. అభినయ్‌కి మహిళలు హారతులు పట్టి నీరాజనం పలికారు. వైఎస్సార్ సీపీ మహిళలకు చేసినంత మేలు గత ఏ ప్రభుత్వంలో ఏ నాయకుడూ చేయలేదన్నది అక్షర సత్యమని మహిళలు చెప్పారు. జగనన్న అందించిన అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న చేదోడు ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడు సంక్షేమ పథకాలను అందించారని సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిలో ఎన్నడూ లేనంతగా అతి చిన్న వయసులోనే అభినయ్‌రెడ్డి చేసిన అభివృద్ధిని కళ్లారా చూశామని, ఇంతకన్నా ఏం కావాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే మా ఓటు అని ముక్తకంఠంతో చెప్పారు. ఈ సందర్భంగా అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు గంట సమయం ఓటు వేసేందుకు కేటాయిస్తే, నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐదేళ్లు బాధ్యతగా పని చేస్తానన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఉండి నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. 20 ఏళ్లల్లో ఎవ్వరికీ సాధ్యం కాని అభివృద్ధిని చేసి చూపానన్నారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్గధామంగా మారాయన్నారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్లు ఆరణి సంధ్య, శేఖర్‌రెడ్డి, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ మబ్బు నాదమునిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

వేడుకగా ఇఫ్తార్ విందు



వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఖాదర్ బాషా, షఫీ అహ్మద్ ఖాద్రీ తదితరులు

- మళ్లీ జగనన్న ఎన్నికతో సంక్షేమ పాలనకు బాటలు
- తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ, ఎస్.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఆర్సీ రోడ్డులోని అబు బకర్ షాదీ మహల్ ఖానాలో శనివారం రాత్రి దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు ఖాదర్‌బాషా ముఖ్య అతిథులుగా హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ మానవీయ దృక్పథంతో సేవలు అందించే ముస్లింలను అక్కున చేర్చుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి సంక్షేమ సారథిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలన కొనసాగింపులో ముస్లింలందరూ భాగస్వాములు కావాలని అభినయ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. తిరుపతి మత సామరస్యానికి ప్రతీక అని, ముస్లింలు, హిందువులు ఐక్యతతో కలసిమెలసి పండుగలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. కోవిడ్ సమయంలో మరణించిన వారికి దహన సంస్కారాలు చేసిన ఘనత ముస్లింలకే దక్కుతుందన్నారు. మానవత్వంతో ముస్లింలు చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చి అశేష ప్రజాదరణ పొందారన్నారని తెలిపారు. ఇదే తరహాలో తిరుపతి నగరంలో సైతం ముస్లింల సంక్షేమానికి బాటలు వేశామన్నారు. వక్ఫ్ బోర్డు రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడికి మైనారిటీలు, బీసీలు, బలిజలన్నా నచ్చదని, తన సామాజిక వర్గ సంక్షేమమే ఆయనకు ముఖ్యమన్నారు. అధికారం కోసం బడుగు, బలహీన వర్గాలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడం తప్ప వారికి చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం వెయ్యి మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్కే బాబు, కార్పొరేటర్లు ఆరణి సంధ్య, తాజీన్, కో–ఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషా, ఇమామ్ సాహెబ్, డాక్టర్ మస్తానమ్మ, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు సిరాజ్ బాషా, రఫీ హిందూస్థానీ, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖాసింభాయ్, మహిళా నేత షర్మిల, ముత్తవల్లీలు చాంద్‌బాషా, ముస్లిం ఐక్య వేదిక గౌరవాధ్యక్షుడు జాఫర్ అలీ పాల్గొన్నారు.


మండు వేసవిలో మామండూరు సోయగం

మండు వేసవిలో మామండూరు అటవీ ప్రాంతం సోయగాలు వెదజల్లుతోంది. అన్నమయ్య జిల్లా సరిహద్దుల్లో కడప రోడ్డు రేణిగుంట నుంచి 12 కిలో మీటర్ల దూరంలో ఉన్న మామండూరు పర్యాటకులకు ఆహ్లాదం పంచుతోంది. ప్రకృతి రమణీయ దృశ్యాలు, వాగులో స్వచ్ఛమైన నీటితో పర్యాటకులు ప్రకృతిని ఆస్వాధిస్తున్నారు. తిరుపతి నగరానికి సమీపంలో ఉండడంతో పర్యాటక స్థలంగా అభివృద్ధి చెందుతోంది. ఈ సుందర దృశ్యాలను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి







ప్రచార హోరు



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డికి హారతులు పడుతున్న మహిళలు



ప్రచారంలో కరపత్రాన్ని ప్రజలకు అందజేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, పాలగిరి ప్రతాప్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్కే బాబు



గజమాలతో సత్కారం



చిన్నారితో భూమన ముచ్చట్లు

భారతీయ విజ్ఞానం వారసత్వ సంపద



శిక్షణకు హాజరైన అధ్యాపకులతో వీసీ, అధికారులు, అతిథులు

తిరుపతి సిటీ: భారతీయ విజ్ఞానం వారసత్వ సంపద అని, దీనిని ప్రతి పౌరునికి అందించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం జాతీయ సంస్కృత వర్సిటీలో వారం రోజులుగా జరిగిన ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రాం ఇన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్‌పై అధ్యాపకులు జరిగిన శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆధునిక కాలంలో భారతీయ విజ్ఞానాన్ని ఇండియన్ నాలెడ్జ్ సిస్టం ద్వారా యూజీసీ అధ్యాపకులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడం శుభపరిణామమన్నారు. జ్ఞానాన్ని భావిభారత పౌరులకు అందించి దేశ పురోభివృద్ధికి అధ్యాపకులు కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ భారతీయ జ్ఞాన పరంపర మూలాలు సంస్కృతం, వేదాలలో నిక్షిప్తమై ఉన్నాయన్నారు. ఇందులోని జ్ఞానాన్ని భావి భారతావనికి అందించాలన్నారు. ఎన్ఎస్‌యూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మురళీకృష్ణ, ప్రొఫెసర్ శివరామభట్, కె.సూర్యనారాయణ, పి.వెంకట్రావు, పలు విశ్వవిద్యాలయాల నుంచి శిక్షణకు విచ్చేసిన 125మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎన్నికలొస్తున్నాయి...



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికలు వస్తున్నాయి... లైసెన్స్ ఉన్నప్పటికీ ఆయుధాలను ఆయా పోలీస్ స్టేషన్లలో అప్పగించాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.శనివారం రాత్రి కలెక్టరేట్ జిల్లా స్థాయి ఆయుధ లైసెన్స్ స్క్రీనింగ్ కమిటీ సమావేశాన్ని ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయుధాలు కలిగి ఉన్న వారు సత్వరమే సంబంధిత పోలీస్ స్టేషన్లో వాటిని డిపాజిట్ చేయాలని సూచించారు. అయితే భద్రతా నేపథ్యంలో బ్యాంకులకు ఇచ్చిన ఆయుధాలు, ఎక్స్‌సర్వీస్ మెన్ పేరుతో తీసుకున్న ఆయుధాలకు మినహాయింపు ఇస్తున్నట్లు చెప్పారు. మిగిలిన వారు మాత్రమే పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని స్పష్టం చేశారు. ఎస్పీ వివరిస్తూ జిల్లాలో 464 మందికి, 39 సంస్థలకు కలిపి ఆయుధాల అనుమతులు మొత్తం 503 తుపాకులు ఉన్నాయని చెప్పారు. అందులో ఇప్పటికే 407 అప్పగించారని వెల్లడించారు. మిగిలిన 96లో బ్యాంక్, ఎక్స్‌సర్వీస్ మెన్‌వి మినహా మిగిలినవారు అప్పగించాలని వెల్లడించారు. అదనపు ఎస్పీ వెంకట్రావు, డీఆర్ఓ పెంచలకిషోర్, ఈఆర్ఓలు అదితిసింగ్, రవిశంకర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, చంద్రముని, సి-సెక్షన్ సూపరింటెండెంట్ గంగయ్య పాల్గొన్నారు.



4న శ్రీకల్యాణ వెంకన్న పుష్పయాగం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పుష్పయాగం కోసం ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యాగం నిర్వహణతో సమస్త దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా ఏప్రిల్ 4న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగిలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో కల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అభిషేకం నిర్వహించనున్నారు.

వరితో రైతులకు సిరులు

- గిట్టుబాటు ధరలకు ఢోకాలేదు
- క్వింటాలు రూ.2500 పైమాటే...
- పంట వద్దకే వ్యాపారులు..


ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో సాగు చేసిన ఆర్ఎన్ఆర్ రకం వరి పంట

తిరుపతి అర్బన్: ఈ రబీ సీజన్‌లో వరి పంటకు జిల్లాలో భలే డిమాండ్ ఉంది. ఓ వైపు మంచి దిగుబడి రావడంతోపాటు మరోవైపు గిట్టుబాటు ధరలు బాగా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు పొలాల వద్దకే వచ్చి మంచి ధరలకే కొనుగోలు చేస్తున్నారు. వరి పంటలో 30 రకాలకుపైగానే ఏటా రైతులు సాగు చేసేవారు. అయితే అధికారులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న మూడు రకాలపై అవగాహన కల్పించారు. దీంతో ప్రధానంగా మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉన్న ఆర్ఎన్ఆర్–15048, బీపీటీలు–5204, కేఎన్ఎం–1638 రకాలను రైతులు సాగు చేసేలా వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించారు. అధికారుల ప్రోత్సాహంతో 82 శాతం రైతులు ఆ మూడు రకాలకు చెందిన పంటలే సాగు చేశారు. దీంతో ఆ మూడు పంటలకు క్వింటాల్ రూ.2500 పైగా ధర పలుకుతోంది. గత ఏడాది రూ.1800 నుంచి రూ.2000 ఉండేది. అయితే ఈ ఏడాది క్వింటాల్‌కు రూ.500 అధికంగా ధరలున్నాయి. దీంతో పెట్టుబడులు పోను ఎకరం వరి సాగుకు రూ.45 వేల నుంచి రూ.50 వేలు వరకు ఆదాయం వస్తుందని వరి సాగు చేసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడులు పోను మంచి ఆదాయ వస్తుంది...



నా పేరు కన్నెప్ప మొదలియార్. మాది ఏర్పేడు మండలంలోని మోదుగులపాళెం గ్రామం. ఆర్ఎన్ఆర్–15048 రకం పంటను 2.5 ఎకరాల్లో సాగుచేశాం. పంట చాలా బాగుంది. మరో వారం పది రోజుల్లో పంట ఒబ్బిళ్లు చేస్తాం. ఎకరానికి పెట్టుబడులు పోను రూ.50 వేలు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నాం. 2.5 ఎకరాలకు రూ.1.25లక్షలు ఆదాయం రానుంది. అధికారుల ప్రోత్సాహంలో మార్కెట్‌లో డిమాండ్ ఉంటే పంటను సాగుచేశాం. దీనికితోడు గడిచిన ఐదేళ్లలో వర్షాలు బాగా కురవడంతో మంచిగా పంటలు సాగు చేస్తున్నాం. పెట్టుబడులు పోను ఆదాయం వస్తోంది. – కన్నెప్ప, మొదలియార్, మోదుగులపాళెం, ఏర్పేడు మండలం

రబీ సీజన్‌లో వరి సాగు

- 18 రకాల వరిని–1,88,638 ఎకరాల్లో సాగు చేశారు
- అందులో మూడు రకాల పంటలు–1,56,140ఎకరాలు
- ఆర్ఎన్ఆర్–15048–55,732 ఎకరాలు
- బీపీటీలు–5204–64,682 ఎకరాలు
- కేఎన్ఎం–1638–35,725 ఎకరాలు
- ఈ మూడు రకాలే 82శాతం సాగు చేశారు.
- వీటికి క్వింటాల్‌కు రూ.2500 ధర పలుకుతోంది.

82శాతం ఆ మూడు రకాలే...



గతంలో రైతులు జిల్లాలో 30కి పైగా వరి రకాలు సాగు చేస్తుండేవారు. అయితే వాటిలో కొన్ని పంటలకు మార్కెట్‌లో సరైన ధరలు ఉండేవి కాదు. అంతేకాకుండా కొన్ని రకాల పంటలకు తెగుళ్లు ఎక్కువగా వచ్చేవి. దీంతో దిగుబడి తగ్గుతూ వచ్చేది. దీంతో ఈ ఏడాది రబీలో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాం. ప్రధానంగా ఆర్ఎస్ఆర్, బీపీటీలు, కేఎస్ఎం–1638 పంటలను ప్రోత్సహించాం. 82 శాతం ఆ మూడు వరి రకాలే సాగు చేశారు. గిట్టుబాటు ధర బాగా ఉండడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. వచ్చే ఏడాది డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా ప్రోత్సహిస్తాం. – ఎస్.ప్రసాద్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి

అధునాతన డిజిటల్ సేవలు అందించాలి


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న భారతీదాసన్ వర్సిటీ గ్రంథాలయ శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ శ్రీనివాస రాఘవన్

తిరుపతి సిటీ: గ్రంథాలయాలు అధునాతన డిజిటల్ సేవలను పౌరులకు అందించాలని భారతీదాసన్ వర్సిటీ గ్రంథాలయ శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ శ్రీనివాస రాఘవన్ సూచించారు. గత ఐదురోజులుగా వర్సిటీలో జరుగుతున్న పౌర గ్రంథాలయ సిబ్బంది శిక్షణా కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను, గ్రంథాలయ ఆధునికత, ఆవశ్యకతపై సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. సాంకేతికత, డిజిటలైజేషన్ విధానంతో గ్రంథాలయాలు పౌరులకు సేవలు అందిస్తున్నాయని కొనియాడారు. అనంతరం శిక్షణ పొందిన పలు రాష్ట్రాలకు చెందిన గ్రంథాలయ సిబ్బందికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అళగప్ప యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.గణేషన్, పుదుచ్చేరి వర్సిటీ మాజీ డీన్ కె.రామయ్య, ఆచార్య పుల్లారెడ్డి, ఎంఆర్ చంద్రన్, దొరస్వామి, ఎ.కిషోర్, ఎస్వీయూ గ్రంథాలయ అధికారి ప్రొఫెసర్ కె.సురేంద్రబాబు పాల్గొన్నారు.

































మోహిత్‌రెడ్డిని గెలిపిద్దాం... అభివృద్ధిని కొనసాగిద్దాం...

- చంద్రగిరి చరిత్రపై చెరగని చెవిరెడ్డి ముద్ర
- మోహిత్‌ను ఎమ్మెల్యేగా ఆదరించండి
- 'మీతోనే.. మీ మోహిత్'లో ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి


తిరుచానూరు పంచాయతీ ముత్తునగర్‌లో ఆత్మీయంగా స్వాగతం పలుకుతున్న స్థానిక ప్రజలు

చంద్రగిరి: ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించండి.. అభివృద్ధిని కొనసాగించండి.. అంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. తిరుచానూరు పంచాయతీ పరిధిలోని ముత్తు నగర్‌లో సర్పంచ్ రామచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో 'మీతోనే మీ మోహిత్' కార్యక్రమాన్ని చెవిరెడ్డి లక్ష్మి నిర్వహించారు. తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి సతీమణి మధురెడ్డి, శ్రీపరాశరేశ్వర ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆమె కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలు కర్పూర హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటా సత్కరించి ఆప్యాయతను చాటుకున్నారు. తండ్రికి తగ్గ తనయునిగా ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన మోహిత్‌రెడ్డిని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని చెవిరెడ్డి లక్ష్మి చేసిన విజ్ఞప్తికి అక్కడి మహిళలు హర్షధ్వానాలతో సానుకూలంగా స్పందించారు. మోహిత్‌ను తప్పకుండా ఎమ్మెల్యేగా ఆదరించి గెలిపిస్తామని మాట ఇచ్చారు. జగనన్న పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. చంద్రగిరి చరిత్రపై ఎమ్మెల్యే చెవిరెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే ప్రతి కుటుంబం బాధ్యతగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. మోహిత్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక మహిళలు చెవిరెడ్డి లక్ష్మితో కలిసి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు.


కరపత్రాలను అందజేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి


చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి...

ఓటుతో కృతజ్ఞత తీర్చుకుంటాం

గత ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలకన్నా అధికంగా మాకు మేలు చేసిన ఈ జగనన్న ప్రభుత్వానికి మరోసారి ఓటు వేసి కృతజ్ఞత తీర్చుకుంటామంటూ తిరుచానూరు పంచాయతీ ప్రజలకు ముక్తకంఠంతో చెవిరెడ్డి లక్ష్మికి తెలియజేశారు. ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా మహమ్మారికి దేశ వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారని, చంద్రగిరి నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి అండగా నిలిచి అన్నీ తానై ఆదుకున్నట్లు వారు గుర్తు చేసుకున్నారు జనం యోగక్షేమాలపై నిత్యం తెలుసుకుంటూ, మంచి చేస్తున్న చెవిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని, ఎన్ని పార్టీలు కలసివచ్చిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత ప్రజలదేనని వారు తేల్చి చెప్పారు. ఎంపీపీ యశోద, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి, శంకర్, మునీంద్ర, లోకేష్ రెడ్డి, వాసు, నాయక్, రాజేంద్ర, గుణ, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో డీఐజీ


అమ్మవారిని దర్శించుకున్న డీఐజీ అమ్మిరెడ్డి

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి శనివారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆలయ ధ్వజస్తంభం వద్ద మొక్కుకుని అమ్మవారి మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా, అధికారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్‌ఓ సతీష్ కుమార్, సీఐ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఐ జగన్నాథరెడ్డి, వీఐ ప్రతాప్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

4న శ్రీకల్యాణ వెంకన్న పుష్పయాగం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏప్రిల్ 4వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పుష్పయాగం కోసం ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకులు, అధికార అనధికారులు, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ యాగం నిర్వహణతో సమస్త దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా ఏప్రిల్ 4న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగిలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించనున్నారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 3న అష్టోత్తర శత కలశాభిషేకం, ఏప్రిల్ 4న తిరుప్పావడ, నిత్య కల్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసినట్లు ఆ ప్రకటనలో తెలిపారు.

క్లుప్తంగా

శనీశ్వరునికి ప్రత్యేక పూజలు


హోమం చేస్తున్న భక్తులు

రామచంద్రాపురం: శని త్రయోదశిని పురస్కరించుకుని శనివారం మండలంలోని రాయల చెరువుకట్ట సమీపంలో ఉన్న శ్రీ భవానీ జలకంఠేశ్వర స్వామి ఆలయం, ఛాయాపురంలోని శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గణపతి దోషం, నవగ్రహ దోష నివారణ, శాంతి హోమాలు, నిత్య అఖండ భజన నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తైలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన అవసరం


ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

రామచంద్రాపురం: క్షయ వ్యాధిపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరమని సెవెన్‌హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్‌బాబు అన్నారు. శనివారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వెంకట్రామాపురం సమీపంలోని వడ్డేపల్లి, తుర్కపల్లి గ్రామాల్లో హర్షిత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్షయ వ్యాధి ఎలా సోకుతుంది, గుర్తించడం, నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు


సినీ నటుడు సందీప్ మాధవ్

తిరుమల: తిరుమల శ్రీవారిని శనివారం పలువురు ప్రముఖులు సేవించుకున్నారు. వీరిలో తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ, బీజేపీ నేత సీఎం రమేష్, సినీ నటుడు సందీప్ మాధవ్ ఉన్నారు. ప్రముఖులకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు ఇచ్చారు. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

రాష్ట్ర రెజ్లింగ్ పోటీల విజేతలకు అభినందనలు


పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభతో 15 పతకాలు సాధించిన క్రీడాకారులను ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు శనివారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలిపింక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ నెల 20, 21వ తేదీల్లో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో 15 పతకాలు సాధించడం తిరుపతి జిల్లాకు గర్వకారణమన్నారు. నిరంతరం శ్రమించే శిక్షకుడు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులందరూ ప్రతి రోజు చక్కటి తర్ఫీదు పొందడంతోనే అత్యుత్తమ ప్రతిభతో పతకాలను జిల్లా క్రీడాకారులు కైవసం చేసుకున్నారని తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని అన్ని క్రీడల్లో రాణించాలని అప్పుడే రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడలలో పతకాలు సాధించగలరని తెలిపారు. జిల్లా ఒలిపింక్ అసోయేషన్ కార్యదర్శి శ్రీధర్, రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.సురేష్, సహ కార్యదర్శి రవి, రవిరెడ్డి పాల్గొన్నారు.

వరితో రైతులకు సిరులు

- గిట్టుబాటు ధరలకు ఢోకాలేదు
- క్వింటాలు రూ.2500 పైమాటే...
- పంట వద్దకే వ్యాపారులు..


ఏర్పేడు మండలం అంజిమేడు గ్రామంలో సాగు చేసిన ఆర్ఎన్ఆర్ రకం వరి పంట

తిరుపతి అర్బన్: ఈ రబీ సీజన్‌లో వరి పంటకు జిల్లాలో భలే డిమాండ్ ఉంది. ఓ వైపు మంచి దిగుబడి రావడంతోపాటు మరోవైపు గిట్టుబాటు ధరలు బాగా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు పొలాల వద్దకే వచ్చి మంచి ధరలకే కొనుగోలు చేస్తున్నారు. వరి పంటలో 30 రకాలకుపైగానే ఏటా రైతులు సాగు చేసేవారు. అయితే అధికారులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న మూడు రకాలపై అవగాహన కల్పించారు. దీంతో ప్రధానంగా మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉన్న ఆర్ఎన్ఆర్-15048, బీపీటీలు-5204, కేఎన్ఎం-1638 రకాలను రైతులు సాగు చేసేలా వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించారు. అధికారుల ప్రోత్సాహంతో 82 శాతం రైతులు ఆ మూడు రకాలకు చెందిన పంటలే సాగు చేశారు. దీంతో ఆ మూడు పంటలకు క్వింటాల్ రూ.2500 పైగా ధర పలుకుతోంది. గత ఏడాది రూ.1800 నుంచి రూ.2000 ఉండేది. అయితే ఈ ఏడాది క్వింటాల్‌కు రూ.500 అధికంగా ధరలున్నాయి. దీంతో పెట్టుబడులు పోను ఎకరం వరి సాగుకు రూ.45 వేల నుంచి రూ.50 వేలు వరకు ఆదాయం వస్తుందని వరి సాగు చేసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పెట్టుబడులు పోను మంచి ఆదాయ వస్తుంది...

“ నా పేరు కన్నెప్ప మొదలియార్. మాది ఏర్పేడు మండలంలోని మోదుగులపాళెం గ్రామం. ఆర్ఎన్ఆర్-15048 రకం పంటను 2.5 ఎకరాల్లో సాగుచేశాం. పంట చాలా బాగుంది. మరో వారం పది రోజుల్లో పంట ఒబ్బిళ్లు చేస్తాం. ఎకరానికి పెట్టుబడులు పోను రూ.50 వేలు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నాం. 2.5 ఎకరాలకు రూ.1.25లక్షలు ఆదాయం రానుంది. అధికారుల ప్రోత్సాహంలో మార్కెట్‌లో డిమాండ్ ఉంటే పంటను సాగుచేశాం. దీనికితోడు గడిచిన ఐదేళ్లలో వర్షాలు బాగా కురవడంతో మంచిగా పంటలు సాగు చేస్తున్నాం. పెట్టుబడులు పోను ఆదాయం వస్తోంది. – కన్నెప్ప, మొదలియార్, మోదుగులపాళెం, ఏర్పేడు మండలం

రబీ సీజన్‌లో వరి సాగు

- 18 రకాల వరిని-1,88,638 ఎకరాల్లో సాగు చేశారు
- అందులో మూడు రకాల పంటలు-1,56,140ఎకరాలు
- ఆర్ఎన్ఆర్-15048-55,732 ఎకరాలు
- బీపీటీలు-5204-64,682 ఎకరాలు
- కేఎన్ఎం-1638-35,725 ఎకరాలు
- ఈ మూడు రకాలే 82శాతం సాగు చేశారు.
- వీటికి క్వింటాల్‌కు రూ.2500 ధర పలుకుతోంది.

82శాతం ఆ మూడు రకాలే...



గతంలో రైతులు జిల్లాలో 30కి పైగా వరి రకాలు సాగు చేస్తుండేవారు. అయితే వాటిలో కొన్ని పంటలకు మార్కెట్‌లో సరైన ధరలు ఉండేవి కాదు. అంతేకాకుండా కొన్ని రకాల పంటలకు తెగుళ్లు ఎక్కువగా వచ్చేవి. దీంతో దిగుబడి తగ్గుతూ వచ్చేది. దీంతో ఈ ఏడాది రబీలో మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాం. ప్రధానంగా ఆర్ఎన్ఆర్, బీపీటీలు, కేఎన్ఎం-1638 పంటలను ప్రోత్సహించాం. 82 శాతం ఆ మూడు వరి రకాలే సాగు చేశారు. గిట్టుబాటు ధర బాగా ఉండడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. వచ్చే ఏడాది డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా ప్రోత్సహిస్తాం. - ఎస్.ప్రసాద్‌రావు, జిల్లా వ్యవసాయాధికారి

రాబోయేది వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వమే...

- యథావిధిగా సంక్షేమ ఫలాలు
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగనన్న
- చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి


చిట్టేవాండ్లపల్లెలో ప్రచారం

భాకరాపేట: రాబోయేది కూడా వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వమేనని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నగొట్టిగల్లు పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రచారం సాగించారు.. ఈ సందర్భంగా ఆకాష్‌రెడ్డి మాట్లాడుతూ మళ్లీ జగనన్న సీఎం కాగానే యథావిధిగా సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందిస్తారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలతోపాటు, మేనిఫెస్టోను అమలు చేసి మాట నిలబెట్టుకున్న జగనన్న మనందరికి అండగా ఉంటారన్నారు. పేదల ఆర్థిక పరిస్థితి మెరుగు పడడానికి సంక్షేమ పథకాలు ఎంతగానో దోహదపడ్డాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో అన్ని ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. మేలు చేసి ఉంటే ఓటు వేయండి అని అడిగే దమ్ము ఉన్న నాయకుడు మన సీఎం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, సర్పంచ్ మనోహర్, భాస్కర్‌రెడ్డి, అన్వర్‌బాషా, రఘునాథరెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్, ద్వారకనాథరెడ్డి, భాస్కర్, ఇర్షాద్, రామ్మూర్తి, వెంకటేష్, మునిరాం, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.


ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

తిరుచ్చిపై శ్రీనివాసుడి విహారం


బంగారు తిరుచ్చిపై భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవ చేపట్టారు. వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవను చేపట్టారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపినాథ్, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, జమేదారు ధనుంజయుడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తగినంత పౌష్టికాహారం తీసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ ప్రదీప

రామచంద్రాపురం: గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నపిల్లలు తగినంత పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ ప్రదీప అన్నారు. శనివారం మండలంలోని గంగిరెడ్డిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సావాలలో భాగంగా పోషణ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులకు, బాలింతలకు, కిశోర బాలికలకు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందుతుందన్నారు. పోషక విలువలు అధికంగా ఉండే పాలు, గుడ్లు, పప్పు దినుసులు, తాజా ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు వంటివి తినడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పావనిశ్రీ, రేవతి, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రావణి, వనిత, దేశమ్మ, శాంతి, కుప్పమ్మ పాల్గొన్నారు.

సమ్మర్ కోచింగ్ క్యాంపులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: విజయవాడ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ సంస్థ (శాప్) ఆదేశాల మేరకు సమ్మర్ క్యాంపుల నిర్వహణకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యద్ ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థుల ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం ప్రతి ఏటా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో మే 1 నుంచి 31వ తేదీ వరకు నెల రోజులపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమ్మర్ క్యాంపులు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ప్రతి జిల్లాకు 50 క్యాంపులతోపాటు ప్రతి క్యాంపులో 25 మంది బాలురు, 25 మంది బాలికలను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపుల నిర్వహణకు ఔత్సాహికులైన పీఈటీలు, పీడీలు, సీనియర్ క్రీడాకారులు, జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఈ నెల 31వ తేదీలోపు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, తిరుపతి వారికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 95420 34270, 98663 17312 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

గోవిందు మృతికి సంతాపం


గోవిందు మృతదేహానికి నివాళులర్పిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: గుంత గాదంకి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు గోవిందు(55) అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం విషయం తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి మృతుని స్వగ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అన్ని సమయాల్లో అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. సర్పంచ్ సీత, ఎంపీటీసీ శ్యామల, నాయకులు రుకేష్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ఉపసర్పంచ్ కృష్ణయ్య, నాగభూషణ, గోపిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న పాలనలోనే రాష్ట్రాభివృద్ధి


గ్రామస్తులకు సంక్షేమ పథకాల కరపత్రం అందిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం : జగనన్న పాలనలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమైందని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోకులాపురం, భువనేశ్వరిపురం, కన్నెపరెడ్డి ఇండ్లు, రెడ్డివారి ఇండ్లు, గడ్డకింద ఇండ్లు గ్రామాల్లో మీతోనే మీ మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు గోవర్ధన్, హిమాల్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు దొరస్వామిరెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, యశ్వంత్, దేవరాజులరెడ్డి, సిద్ధారెడ్డి, రూపసుందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండు వేసవిలో మామండూరు సోయగం



మండు వేసవిలో మామండూరు అటవీ ప్రాంతం సోయగాలు వెదజల్లుతోంది. అన్నమయ్య జిల్లా సరిహద్దుల్లో కడప రోడ్డు రేణిగుంట నుంచి 12 కిలో మీటర్ల దూరంలో ఉన్న మామండూరు పర్యాటకులకు ఆహ్లాదం పంచుతోంది. ప్రకృతి రమణీయ దృశ్యాలు, వాగులో స్వచ్ఛమైన నీటితో పర్యాటకులు ప్రకృతిని ఆస్వాధిస్తున్నారు. తిరుపతి నగరానికి సమీపంలో ఉండడంతో పర్యాటక స్థలంగా అభివృద్ధి చెందుతోంది. ఈ సుందర దృశ్యాలను చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి





ఎన్నికలొస్తున్నాయి...

- మీ ఆయుధాలను ఇచ్చేయండి-కలెక్టర్
- జిల్లాలో 503 తుపాకులకు లైసెన్స్‌లు
- 407 డిపాజిట్ చేశారు...
- 96 ఇవ్వాల్సి ఉంది
- బ్యాంకులు, ఎక్స్‌సర్వీస్‌మెన్ ఆయుధాలకు మినహాయింపు


సమావేశంలో వివరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికలు వస్తున్నాయి... లైసెన్స్ ఉన్నప్పటికీ ఆయుధాలను ఆయా పోలీస్ స్టేషన్లలో అప్పగించాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.శనివారం రాత్రి కలెక్టరేట్ జిల్లా స్థాయి ఆయుధ లైసెన్స్ స్క్రీనింగ్ కమిటీ సమావేశాన్ని ఎస్పీ కృష్ణకాంత్ పటేల్‌తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయుధాలు కలిగి ఉన్న వారు సత్వరమే సంబంధిత పోలీస్ స్టేషన్లో వాటిని డిపాజిట్ చేయాలని సూచించారు. అయితే భద్రతా నేపథ్యంలో బ్యాంకులకు ఇచ్చిన ఆయుధాలు, ఎక్స్‌సర్వీస్ మెన్ పేరుతో తీసుకున్న ఆయుధాలను బ్యాంక్ ఏటీఎంలకు వినియోగిస్తున్నవారికి మినహాయింపు ఇస్తున్నట్లు చెప్పారు. మిగిలిన వారు మాత్రమే పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వివరిస్తూ జిల్లాలో 464 మంది వ్యక్తులకు, 39 సంస్థలకు కలిపి ఆయుధాల అనుమతులు మొత్తం 503 తుపాకులు ఉన్నాయని చెప్పారు. అందులో ఇప్పటికే 407 అప్పగించారని వెల్లడించారు. మిగిలిన 96కు సంబంధించి బ్యాంక్, ఎక్స్‌సర్వీస్ మెన్‌కి చెందినవి మినహా మిగిలినవారు అప్పగించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు, డీఆర్ఓ పెంచలకిషోర్, ఈఆర్ఓలు అదితిసింగ్, రవిశంకర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, చంద్రముని, సి-సెక్షన్ సూపరింటెండెంట్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పది మూల్యాంకన సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి ఎడ్యుకేషన్: పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనం(స్పాట్ వాల్యూయేషన్)లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ నాయకులు తెలిపారు. ఆ మేరకు తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి(డీఈఓ) డాక్టర్ వి.శేఖర్‌ను శనివారం ఎస్టీయూ జిల్లా ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు ఎ.జగన్నాథం, కఠారి మోహన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులు, చంటి బిడ్డల తల్లులు, ఓపెన్ హార్ట్ సర్జరీ, గుండె, న్యూరో సమస్యలతో బాధపడుతున్న వారు, పదవీ విరమణకు దగ్గర్లో ఉన్న వారికి, స్పాట్ సెంటర్‌కు దూరంగా నివాసం ఉన్న ఉపాధ్యాయినులు, పదోన్నతి పొంది మూడేళ్ల పూర్తికాని స్కూల్ అసిస్టెంట్లకు స్పాట్ వాల్యూయేషన్ విధుల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు. అలాగే మూల్యాంకనం కేంద్రాల్లో కనీస వసతులైన బల్లలు, కుర్చీలు, ఫ్యాన్లు, చల్లని నీరు, మహిళలకు, పురుషలకు వేర్వేరుగా వాష్ రూమ్‌లు తదితర సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పదో తరగతి మూల్యాంకన విధుల్లో పనిచేసిన కొందరు ఉపాధ్యాయులకు ఇంతవరకు రెమ్యునరేషన్ ఇవ్వలేదని, వెంటనే అది చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్టీయూ రాష్ట్ర నాయకులు గాజుల నాగేశ్వరరావు, కె.ధనుంజయనాయుడు, రామాంజనేయులు పాల్గొన్నారు.

వేడుకగా ఇఫ్తార్ విందు



వైఎస్ఆర్ సీపీ మైనారిటీ నేతలు ఏర్పాటు చేసిన రంజాన్ ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఖాదర్ బాషా, షఫీ అహ్మద్ ఖాద్రీ తదితరులు

తిరుపతి కల్చరల్: వైఎస్ఆర్ సీపీ మైనారిటీ నేతలు సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ, ఎస్.ఖాదర్‌బాషా ఆధ్వర్యంలో ఆర్‌సీ రోడ్డులోని అబు బకర్ షాదీ మహల్ ఖానాలో శనివారం రాత్రి దావత్ ఏ ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు ఖాదర్‌బాషా ముఖ్య అతిథులుగా హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ మానవీయ దృక్పథంతో సేవలు అందించే ముస్లింలను అక్కున చేర్చుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, అలాంటి సంక్షేమ సారథిని రానున్న ఎన్నికల్లో గెలిపించుకోవాలన్నారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ సంక్షేమ పాలన కొనసాగింపులో ముస్లింలందరూ భాగస్వాములు కావాలని అభినయ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. తిరుపతి మత సామరస్యానికి ప్రతీక అని, ముస్లింలు, హిందువులు ఐక్యతతో కలసిమెలసి పండుగలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. కోవిడ్ సమయంలో మరణించిన వారికి దహన సంస్కారాలు చేసిన ఘనత ముస్లింలకే దక్కుతుందన్నారు. మానవత్వంతో ముస్లింలు చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చి అశేష ప్రజాదరణ పొందారన్నారని తెలిపారు. ఇదే తరహాలో తిరుపతి నగరంలో సైతం ముస్లింల సంక్షేమానికి బాటలు వేశామన్నారు. వక్ఫ్ బోర్డు రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్‌బాషా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడికి మైనారిటీలు, బీసీలు, బలిజలన్నా నచ్చదని, తన సామాజిక వర్గ సంక్షేమమే ఆయనకు మక్కువన్నారు. అధికారం కోసం బడుగు, బలహీన వర్గాలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడం తప్ప వారికి చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం వెయ్యి మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వైఎస్ఆర్ సీపీ మైనారిటీ నేతలు, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే బాబు, కార్పొరేటర్లు ఆరణి సంధ్య, తాజీన్, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషా, ఇమామ్ సాహెబ్, డాక్టర్ మస్తానమ్మ, జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు సిరాజ్ బాషా, రఫీ హిందూస్థానీ, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఖాసింభాయ్, మహిళా నేత షర్మిల, ముత్తవల్లీలు చాంద్‌బాషా, ముస్లిం ఐక్య వేదిక గౌరవాధ్యక్షుడు జాఫర్ అలీ పాల్గొన్నారు.

భారతీయ విజ్ఞానం వారసత్వ సంపద



శిక్షణకు హాజరైన అధ్యాపకులతో వీసీ, అధికారులు, అతిథులు

తిరుపతి సిటీ: భారతీయ విజ్ఞానం వారసత్వ సంపద అని, దీనిని ప్రతి పౌరునికి అందించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందని తిరుపతి ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం జాతీయ సంస్కృత వర్సిటీలో వారం రోజులుగా జరిగిన ఫ్యాకల్టీ ట్రైనింగ్ ప్రోగ్రాం ఇన్ ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్‌పై అధ్యాపకులు జరిగిన శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆధునిక కాలంలో భారతీయ విజ్ఞానాన్ని ఇండియన్ నాలెడ్జ్ సిస్టం ద్వారా యూజీసీ అధ్యాపకులకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించడం శుభపరిణామమన్నారు. జ్ఞానాన్ని భావి భారత పౌరులకు అందించి దేశ పురోభివృద్ధికి అధ్యాపకులు కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. అనంతరం వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ భారతీయ జ్ఞాన పరంపర మూలాలు సంస్కృతం, వేదాలలో నిక్షిప్తమై ఉన్నాయన్నారు. ఇందులోని జ్ఞానాన్ని భావిభారతానికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూ వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మురళీకృష్ణ, ప్రొఫెసర్ శివరామభట్, కె.సూర్యనారాయణ, పి.వెంకట్రావు, పలు విశ్వవిద్యాలయాల నుంచి శిక్షణకు విచ్చేసిన 125మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

అధునాతన డిజిటల్ సేవలు అందించాలి



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న భారతీదాసన్ వర్సిటీ గ్రంథాలయ శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ శ్రీనివాస రాఘవన్

తిరుపతి సిటీ: గ్రంథాలయాలు అధునాతన డిజిటల్ సేవలను పౌరులకు అందించాలని భారతీదాసన్ వర్సిటీ గ్రంథాలయ శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ శ్రీనివాస రాఘవన్ సూచించారు. గత ఐదురోజులుగా వర్సిటీలో జరుగుతున్న పౌర గ్రంథాలయ సిబ్బంది శిక్షణా కార్యక్రమానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను, గ్రంథాలయ ఆధునికత, ఆవశ్యకతపై సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. సాంకేతికత, డిజిటలైజేషన్ విధానంతో గ్రంథాలయాలు పౌరులకు సేవలు అందిస్తున్నాయని కొనియాడారు. అనంతరం శిక్షణ పొందిన పలు రాష్ట్రాలకు చెందిన గ్రంథాలయ సిబ్బందికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అళగప్ప యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.గణేషన్, పుదుచ్చేరి వర్సిటీ మాజీ డీన్ కె.రామయ్య, ఆచార్య పుల్లారెడ్డి, ఎంఆర్ చంద్రన్, దొరస్వామి, ఎ.కిషోర్, ఎస్వీయూ గ్రంథాలయ అధికారి ప్రొఫెసర్ కె.సురేంద్రబాబు పాల్గొన్నారు.





























